దీపకాంతుల కేళి..

గ్రామగ్రామాన దీపావళి పండుగ సంబురాలను ఆదివారం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మహిళలు వేకువజామునే నిద్రలేచి ఇళ్లువాకిళ్లను శుభ్రం చేసుకున్నారు. ఇంటిల్లిపాది అభ్యంగస్నానాలు ఆచరించి ఇంటి గుమ్మాలను, ఇంటిని మామిడితోరణాలు, పూలతో సుందరంగా అలంకరించుకున్నారు. అనంతరం పూజామందిరంలో ఉన్న దేవతామూర్తులకు, లక్ష్మీదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆపై సాయంత్రం వేళల్లో మట్టి ప్రమీదలతో దీపాలను వెలిగించి ఇంటి ముంగిట అలంకరించారు. దీప కాంతుల నడుమ పిల్లలు, పెద్దలు, మహిళలు, యువత బాణసంచా కాలుస్తూ సందడి చేశారు.

– సాక్షి నెట్‌వర్క్


అన్నపురెడ్డిపల్లి: అంకమ్మతల్లి ఆలయంలో బాణసంచా కాలుస్తున్న గ్రామస్తులు


భద్రాచలంటౌన్: టపాసులు కాలుస్తున్న చిన్నారులు


మణుగూరురూరల్: పోలీస్‌స్టేషన్ ఆవరణలో..


దుమ్ముగూడెం: పర్ణశాల ఆలయంలో పూజలు చేస్తున్న అర్చకులు


గుండాల: టపాసులు కాలుస్తున్న చిన్నారి


చర్ల: వేడుకలో చిన్నారులు..


చంద్రుగొండ: బాణసంచా కాలుస్తున్న ఓ కుటుంబం..


కరకగూడెం: బాలుడితో కలిసి క్రాకర్స్ కాలుస్తున్న యువతి


అన్నపురెడ్డిపల్లి: టపాసులు కాలుస్తున్న బాలుడు

పెదవాగు ప్రాజెక్టును ఆధునికీకరిస్తా..

అశ్వారావుపేటరూరల్: త్వరలో జరిగే ఎన్నికల్లో తనకు ఓట్లు వేసి గెలిపిస్తే అశ్వారావుపేట మండలంలోని గుమ్మడవల్లి పెదవాగు ప్రాజెక్టును ఆధునీకరణ చేయడంతోపాటు, పర్యటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తానని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జారే ఆదినారాయణ అన్నారు. మండలంలోని గుమ్మడవల్లి, కొత్తూరు, పెదవాగు ప్రాజెక్టు, బచ్చువారిగూడెం, నెమలిపేట, గాండ్లగూడెం, అనంతారం, దిబ్బగూడెం, రామన్నగూడెం, కన్నాయిగూడెం, అశ్వారావుపేటలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి, ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా సేవ చేసేందుకు తాను ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి, రాజకీయాల్లోకి వచ్చానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జూపల్లి రమేష్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, టీడీపీ,సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

అధిక మెజార్టీతో గెలిపించాలి

అన్నపురెడ్డిపల్లి: కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి జారె ఆదినారాయణను అధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ మండలాధ్యక్షుడు వనమా గాంధీ పిలుపునిచ్చారు. సోమవారం ఆ పార్టీ నాయకులు రాజాపురం, అబ్బుగూడెం గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించి, ఆరు గ్యారెంటీ పథకాలపై ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు పర్సావెంకటేశ్వర్లు, భీముడు, రాము, లక్ష్మారెడ్డి, ముద్రగడ వెంకటేశ్వర్లు, నాగుల మీర, దొడ్డ ప్రసాద్ , కృష్ణారెడ్డి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జారే ఆదినారాయణ

కేసీఆర్‌కు ఓటు అడిగే అర్హత లేదు

కరకగూడెం: రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో దివాళా తీయించి అన్ని వర్గాల సంక్షేమాన్ని విస్మరించిన సీఎం కేసీఆర్‌కు ఓటు అడిగే అర్హత లేదని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బోల్లోజు అయోధ్య, కాంగ్రెస్ పార్టీ పినపాక కన్వీనర్, టీపీసీసీ సభ్యుడు చందా సంతోష్ కుమార్‌లు విమర్శించారు. ఈ మేరకు వారు సోమవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఆ పార్టీల కోఆర్డినేషన్ సమావేశంలో మాట్లాడారు. అనంతరం పార్టీ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గెలుపు కోసం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరక్టర్ తూళ్లూరి బ్రమ్మయ్య ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అశ్వాపురం: మండల కేంద్రంలో ముస్లిం కాలనీ, సాయిబాబా గుడి ఏరియా, మార్కెట్ రోడ్డులో వారపు సంతలో కాంగ్రెస్, సీపీఐ పార్టీల నాయకులు సోమవారం ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పాయం వెంకటేశ్వర్లును గెలిపించాలని కోరారు. కార్యక్రమాల్లో ఎంపీపీ ముత్తినేని సుజాత, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు ఖధీర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి భిక్షమయ్య, నాయకులు గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్, సదర్‌లాల్, చంద్రకళ, సీపీఐ మండల కార్యదర్శి అనంతనేని సురేష్, ముత్తబోయిన వెంకటేశ్వర్లు, సురేందర్‌రెడ్డి, రాయపూడి రాజేష్, నాయకులు పాల్గొన్నారు.

మణుగూరుటౌన్: కాంగ్రెస్ అభ్యర్థి పాయం గెలుపునకు కృషి చేయాలని కోరుతూ.. అన్ని వార్డుల్లో నాయకులు ప్రచారం హోరెత్తిస్తున్నారు. పలు గ్రామాల్లో ఉప సర్పంచ్ గోరంట్ల కనకయ్య, పాల్వంచ రాములు, డాక్టర్ కల్యాణ్, గాండ్ల సురేశ్, బత్తుల నవీన్, కొత్తపల్లి సత్యనారాయణ, చల్లా రాము, బత్తుల కోటయ్య, రాజుపేటలో పెనుగొండ సాంబశివరావు, కుర్రం రవి, తమ్మిశెట్టి సాంబ, వాగబోయిన శ్రీను, రాము, జగన్‌ల ఆధ్వర్యంలో పర్యటించి ఆరు గ్యారెంటీ పథకాలు వివరించారు.

రేగా పాలనలో దందాలు..

మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో తొగ్గూడెం శివమ్ ఫంక్షన్ హాల్‌లో సమావేశం నిర్వహించగా, సీపీఐ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడారు. రేగా ఇసుక దందా, భూ దందాలకు అలవాటు పడి ప్రజలను పీడించుకు తింటున్నాడని ఆరోపించారు. డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య, వైస్ ఎంపీపీ కేవిరావు, నాయకులు సామా శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాగా, మున్సిపాలిటీలోని సుదరయ్య నగర్‌లో 120 కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరగా.. పాయం వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.


కరకగూడెం: పాయం గెలుపునకు ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్, సీపీఐ నాయకులు

క్లుప్తంగా

మట్టి అక్రమ రవాణా

అశ్వాపురం: మండల పరిధిలోని అమ్మగారిపల్లి గ్రామంలో సీతారామ ప్రాజెక్ట్ కెనాల్ మట్టిని సోమవారం రాత్రి లారీల్లో మణుగూరుకు అక్రమంగా తరలించారు. ఈ మేరకు స్థానికులు వివరాలు వెల్లడించారు. మట్టి తరలిస్తున్న లారీలు అతి వేగంగా వెళ్తుండటంతో భయాందోళనకు గురైన గ్రామస్తులు.. లారీలను అడ్డుకునే ప్రయత్నం చేయగా.. లారీ డ్రైవర్లు దురుసుగా ప్రవర్తించి ఆపకుండా అతి వేగంగా వెళ్లారు. ఈ లారీలతో వేగ భయంతోపాటు రహదారి గుంతమయమవుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. రాత్రి పూట మట్టి అక్రమ రవాణాపై అధికారులు దృష్టి సారించాలని కోరుతున్నారు.

క్రీడలతో స్నేహభావం పెంపు

దుమ్ముగూడెం: గ్రామాల్లో నిర్వహించే క్రీడా పోటీల వలన స్నేహభావం పెరుగుతుందని భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య అన్నారు. సోమవారం మండలంలోని చెరుపల్లి గ్రామంలో జరిగిన వాలీబాల్ పోటీల బహుమతి ప్రదానోత్సవంలో ఆయన పాల్గొని విజేతలకు బహుమతులను అందచేశారు. విజేతగా కొత్త మారేడుబాక, రన్నర్‌గా రామచంద్రునిపేట, తృతీయ స్థానంలో కోయనర్సాపురం గ్రామాలు నిలువగా వారికి బహుమతులను అందచేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొర్సా అనిత, ఆర్గనైజేషర్స్ మున్నా, రేసు విజయ్, ప్రవీణ్, కల్యాణ్, అశోక్, విజయ్, రేసు అశోక్, రేసు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ కార్యాలయం ప్రారంభం

గుండాల: గుండాల, ఆళ్లపల్లి మండల కేంద్రాల్లో ఆదివారం బీజేపీ కార్యాలయాలను పినపాక నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి పొడియం బాలరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో తనను గెలిపించాలని కోరారు. అనంతరం పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. రెండు మండలాల అధ్యక్షులు సోలం సతీష్, శ్రీనివాసచారి, నాయకులు ఉదయ్, నాగరాజు పాల్గొన్నారు.

భద్రాద్రి అంటే భయమెందుకు?

భద్రాచలంటౌన్: భద్రాచలం నుంచి పట్టుమని పది కిలో మీటర్ల దూరంలో సభను పెట్టి భద్రాచల రామయ్యను దర్శించుకోకపోవడంపై సీఎం కేసీఆర్ వైఖరి ఏంటో ఇక్కడి ప్రజలకు చెప్పాలని, భద్రాద్రి అంటే ఆయనకు భయం ఎందుకో తెలపాలని భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య అన్నారు. సోమవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో ఆయన మాట్లాడారు. భద్రాద్రి అభివృద్ధి అంటూ ప్రజలకు ఇచ్చిన హామీలపై నిలదీస్తారనే భయంతోనే ఇటువైపు కన్నెత్తి చూడడం లేదని విమర్శించారు.

జోరుగా ఎన్నికల ప్రచారం

దుమ్ముగూడెం: మండలంలోని పలుగ్రామాల్లో వివిధ పార్టీల అభ్యర్థులు జోరుగా ప్రచారం చేస్తున్నారు. చెరుపల్లి, కొత్తపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ భద్రాచలం అభ్యర్థి పొదెం వీరయ్య సోమవారం విస్తృతంగా పర్యటించి మరోమారు తనను గెలిపించాలని కోరారు. నాయకులు లంకా శ్రీనివాసరావు, కుంజా శ్రీనివాసరావు, దర్శి సాంబశివరావు, తెల్లం హరికృష్ణ, సందీప్‌రెడ్డి, కొర్సా అనిత, పూజారి సూర్యచంద్రరావు, నల్లపు దుర్గాప్రసాద్ పాల్గొన్నారు. సీపీఎం అభ్యర్థి కారం పుల్లయ్య పలు గ్రామాల్లో ప్రచారం చేయగా నాయకులు యలమంచి వంశీకృష్ణ, మర్మం చంద్రయ్య, బొల్లి సూర్యచంద్రరావు, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే, బీజేపీ అభ్యర్థి కుంజా ధర్మ బొజ్జికుప్ప, నారాయణరావుపేట గ్రామాల్లో ప్రచారం చేశారు.

భద్రాచలంఅర్బన్: సీపీఎం అభ్యర్థి కారం పుల్లయ్య సోమవారం పట్టణంలోని నాలుగో వార్డు పరిధిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు భీమవరం వెంకటరెడ్డి, బండారు శరత్ బాబు నేతృత్వంలో అభ్యర్థి కారం పుల్లయ్య ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు, ఏజే రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎంబి.నర్సారెడ్డి, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి తదితరులు పాల్గొన్నారు.

చర్ల: మండలంలోని పలు గ్రామాల్లో భద్రాచలం సీపీఎం అభ్యర్థి కారం పుల్లయ్య తరఫున పార్టీ నాయకుడు మచ్చా వెంకటేశ్వర్లు ఎన్నికల ప్రచారం చేశారు. కారం పుల్లయ్యను గెలిపించాలని కోరారు. నాయకులు కారం నరేష్, బి.మధు, కొలగాని బ్రహ్మచారి, రేపాకుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

చర్లరూరల్: భద్రాచలం బీజేపీ అభ్యర్థి కుంజా ధర్మాను గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు ప్రచారం చేశారు. మండలంలోని గ్రామాల్లో ప్రచారం చేసిన వారు కేంద్రప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలను వివరించారు. నాయకులు బిట్రగుంట క్రాంతికుమార్, ముత్తారం రత్తయ్య, యడవల్లి శేషగిరిరావు, ఆలెం సమ్మయ్య, పగడాల శ్రీధర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

మణుగూరురూరల్: త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తనను ఆదరించి గెలిపించాలని బీజేపీ పినపాక అసెంబ్లీ అభ్యర్థి పొడియం బాలరాజు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సోమవారం పట్టణంలోని స్నేహగార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో బీజేపీ నాయకులు పున్నం బిక్షపతి, ముస్కు శ్రీనివాస్‌రెడ్డి, ఏనుగుల వెంకట్‌రెడ్డి, బాలు నాయక్, ముత్యాల వెంకటేశ్వరరావు, సరస్వతి, లింగంపల్లి రమేష్, కుంజా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎర్రజెండాను కిందపడనివ్వం

భద్రాచలంఅర్బన్: గొంతులో ప్రాణం ఉన్నంత వరకు ఎర్రజెండాను కింద పడనివ్వబోమని సీపీఐ జాతీయ సమితి సభ్యుడు భాగం హేమంతరావు తెలిపారు. భద్రాచలంలో ఆ పార్టీ నాయకుడు నూప పోతయ్య అధ్యక్షతన జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ప్రతిఒక్కరు పొత్తు ధర్మాన్ని పాటించాలని కోరారు. పొత్తులో భాగంగా కాంగ్రెస్ అభ్యర్థి అభ్యర్థిగా పొదెం వీరయ్యను గెలిపించేందుకు సీపీఐ కార్యకర్తలు పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు తోట మల్లికార్జునరావు, నల్లబోయిన రవికుమార్, ఆసంటి ప్రసాద్, కిలిమి ఎల్లారెడ్డి, నోపా తిరుపతిరావు, పాల్వంచ రామారావు తదితరులు పాల్గొన్నారు.

పలువురి నామినేషన్లు తిరస్కరణ


మణుగూరురూరల్: నామినేషన్ల పరిశీలన కార్యక్రమంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రతీక్ జైన్

భద్రాచలం: భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గంకు దాఖలైన నామినేషన్లలో ఐదు నామినేషన్లను అధికారులు సోమవారం తిరస్కరించారు. బీఆర్‌ఎస్, బీజేపీ, సీపీఎంలకు చెందిన డమ్మీ అభ్యర్థులు తెల్లం సీతమ్మ, కుంజా సంతోష్, కుర్సా చిలకమ్మలతో పాటుగా ఆబాద్ పార్టీకు చెందిన వీరభద్రం, బహుజన్ ముక్త్ పార్టీకు చెందిన బొర్రా రాజులను నామినేషన్ల పరిశీలనలో నియమనిబంధనలకు లోబడి లేనట్లుగా గుర్తించారు. మొత్తం 18 నామినేషన్లలో ఐదింటిని అధికారులు తిరస్కరించారు.

అశ్వారావుపేట: అశ్వారావుపేట నియోజకవర్గానికి దాఖలైన 23మంది అభ్యర్థుల నామినేషన్లలో 2 తిరస్కరణకు గురైనట్లు రిటర్నింగ్ అధికారి పర్సా రాంబాబు సోమవారం తెలిపారు. గొగ్గల ఆదినారాయణ(సీపీఎం), హనుమంతరావు(బహుజన ముక్తి)ల నామినేషన్లు తిరస్కరణకు గురికాగా 21మంది అభ్యర్థుల నామినేషన్లు ఆమోదించినట్లు పేర్కొన్నారు.

మణుగూరురూరల్: తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల నేపథ్యంలో పినపాక నియోజవకర్గానికి దాఖలు అయిన నామినేషన్లలో నుంచి మూడు నామినేషన్లను తిరస్కరించినట్లు భద్రాచలం ఐటీడీఏ పీఓ, పినపాక ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రతీక్ జైన్ తెలిపారు. మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం నామినేషన్ల పరిశీలన అనంతరం జ్యోష్న పొడియం(బీజేపీ), పాయం సింగరాజు(బీఎస్పీ), కుంజా సీతారాములు (ఇండిపెండెంట్)ల నామినేషన్లను తిరస్కరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాఘవరెడ్డి పాల్గొన్నారు.

రేపు కంటివైద్య శిబిరం

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణంలోని పాత ఎల్‌ఐసీ ఆఫీస్ రోడ్డులోని ఆల్ పెన్షనర్స్ డివిజన్ కార్యాలయంలో ఈ నెల 17న ఉచిత కంటివైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ డివిజన్ అధ్యక్షుడు బందు వెంకటేశ్వర్లు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ వైద్య శిబిరంలో వరంగల్ శరత్ మాక్స్ విజన్ ఆస్పత్రి వైద్యులు ఉచితంగా పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఆపరేషన్ నిర్వహిస్తారని తెలిపారు. ఈ శిబిరంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, హెల్త్ కార్డు కలిగిన వారు పరీక్షలు చేయించుకోవచ్చని పేర్కొన్నారు.

తుమ్మలను కలిసిన నాయకులు

చర్ల: చర్ల మండలానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకులు పలువురు ఇటీవల కాంగ్రెస్‌లో చేరారు. ఆయా నాయకులు ఖమ్మంలో మాజీ మంత్రి, కాంగ్రెస్ ఖమ్మం అభ్యర్థి తుమ్మల నాగేశ్వరావును మర్యాద పూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో పరుచూరి రవికుమార్, పందిళ్లపల్లి రాధాకృష్ణ, తోటమళ్ల వరప్రసాద్, బండి వేణు తదితరులు ఉన్నారు.

దుస్తులు పంపిణీ

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణంలోని చర్ల రోడ్డులో నేను సైతం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సోమవారం వృద్ధులు, వికలాంగులకు దుస్తువులు పంపిణీ చేశారు. నేను సైతం స్వచ్ఛంద సేవా సంస్థ 11వ వార్షికోత్సవం సందర్భంగా సుమారు 100 మందికి ఈ వితరణను అందించారు. కార్యక్రమంలో ఐటీసీ కాంట్రాక్టర్ పాకాల దుర్గాప్రసాద్, డాక్టర్ ఉదయ్, సంస్థ వ్యవస్థాకుడు భీపాక పెదరాజు, నాగేశ్వరరావు, రాజేశ్వరరావు, వసంత, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

కార్తీక మాసోత్సవాలు ప్రారంభం

అన్నపురెడ్డిపల్లి: మండల కేంద్రంలో కొలువుదీరిన భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి వారి ఆలయంలో నేటి నుంచి(మంగళవారం) డిసెంబర్ 12వ తారీకు వరకు కార్తీక మాసోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ మేనేజర్ రమణ, ఆలయ పునఃనిర్మాణకర్త మారగాని శ్రీనివాసరావు సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కార్తీక మాసం సందర్భంగా ఆలయంలో జరగనున్న కార్యక్రమాల వివరాలను వారు తెలిపారు. 17న నాగులచవితి, 20 న తొలి కార్తీక సోమవారం, 23న ఏకాదశి అన్నాభిషేకం, 24న క్షీరాబ్ది ద్వాదశి, 25న శనిత్రయోదశి, 26న కార్తీక పౌర్ణమి, 30న లక్షబిల్వార్చన, 01న సామూహిక కుంకుమార్చన, 08న ఏకాదశి అన్నాభిషేకం, 11న మాస శివరాత్రి (స్వామి వారి కల్యాణం), 12న కార్తీకమాసోత్సవం ముగుస్తుందని తెలిపారు. కార్తీక మాసాన్ని పురస్కరించుకుని భక్తులకు అన్ని ఏర్పాట్లూ చేసినట్లు తెలిపారు.

కన్నీరు పెట్టించిన తల్లి ప్రేమ

అశ్వాపురం: మండల పరిధిలోని మొండికుంట గ్రామంలో సోమవారం మణుగూరు–కొత్తగూడెం రహదారి వెంబడి పాలు తాగే ఓ కుక్క పిల్ల వాహనం టైరు కింద పడి చనిపోయింది. చనిపోయిన కుక్క పిల్లను చూసి తల్లి కుక్క స్పందించిన తీరు స్థానికులకు కంట తడి పెట్టించింది. కుక్క పిల్ల మృతదేహం వద్ద కూర్చొని పడిగాపులు కాస్తూ నిర్జీవంగా పడి ఉన్న తన బిడ్డను చూసి ఆ తల్లి కుక్క కన్నీరు పెట్టుకుంది.


కుక్క పిల్ల మృతదేహం వద్ద పడిగాపులు గాస్తున్న తల్లి కుక్క

సభకు తరలిన బీఆర్‌ఎస్ శ్రేణులు


చంద్రుగొండ: తరలివెళ్తున్న పార్టీ శ్రేణులకు అభివాదం చేస్తున్న జెడ్పీటీసీ వెంకటరెడ్డి

అన్నపురెడ్డిపల్లి: బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో దమ్ముపేటలో సోమవారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు ఆ పార్టీ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. పార్టీ మండలాధ్యక్షుడు బోయినపల్లి సుధాకర్ ఆధ్వర్యంలో భారీగా కార్యకర్తలు, నాయకులు వాహనాలలో వెళ్లారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ భారత లాలమ్మ, ఎంపీపీ సున్నం లలిత పాల్గొన్నారు.

చంద్రుగొండ: ఎన్నికల నేపథ్యంలో దమ్మపేటలో సోమవారం ఏర్పాటు చేసిన ప్రజాఆశీర్వాద సభకు మండలం నుంచి పెద్ద ఎత్తున బీఆర్‌ఎస్ శ్రేణులు జనసమీకరణ చేసి తరలించారు. జెడ్పీటీసీ కొడకండ్ల వెంకటరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు దార వెంకటేశ్వరరావుల ఆధ్వర్యంలో వివిధ వాహనాల్లో వేలాది మంది జనాన్ని దమ్మపేటలో సీఎం కేసీఆర్ సభకు తరలించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు ఎస్డీ రసూల్, మెడా మోహన్‌రావు, నల్లమోతు వెంకటనారాయణ, సూరా వెంకటేశ్వర్లు, భూపతి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సీఎం రాకతో బీఆర్‌ఎస్‌లో ఉత్సాహం

బూర్గంపాడు: లక్ష్మీపురంలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభకు ముఖ్యమంత్రి కేసీఆర్ రావటంతో బీఆర్‌ఎస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నింపింది. పినపాక, భద్రాచలం నియోజకవర్గాల నుంచి భారీగా తరలివచ్చిన జనాలతో సభా ప్రాంగణం కిక్కిరిసింది. ప్రభుత్వ విప్ రేగా కాంతారావు ప్రసంగం అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్ సుమారు 35నిమిషాల పాటు ప్రసంగించారు. సభకు పెద్దసంఖ్యలో మహిళలు, రైతులు, యువత తరలిరావటంతో సీఎం కేసీఆర్‌లో కూడా ఉత్సాహం కనిపించింది. ప్రభుత్వ పథకాలను ఆయన వివరిస్తున్నప్పుడు ప్రజల నుంచి మంచి స్పందన వచ్చింది. పినపాక, భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గాల సమస్యలపై బీఆర్‌ఎస్ అభ్యర్థులు రేగా కాంతారావు, తెల్లం వెంకట్రావులు అడిగిన డిమాండ్లను పరిష్కరిస్తానని ముఖ్యమంత్రి హామీతో ప్రజలు చప్పట్లు కొట్టారు.

భద్రాచలంలో ట్రాఫిక్ సమస్య

భద్రాచలంఅర్బన్: భద్రాచలం పట్టణంలో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంది. మెయిన్ రోడ్డుకు ఇరువైపులా వాహనాలు నిలపడం వల్ల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ట్రాఫిక్‌పై నియంత్రణ లేకుండా పోయింది. పట్టణంలోని పాత మార్కెట్‌తో పాటు పలు కూడళ్లలో ఇరువైపుల వర్తక, వాణిజ్య సముదాయాలు ఉన్నాయి. ఆయా వ్యాపారులు సరుకులను ట్రాన్స్‌ఫోర్ట్ లారీల్లో తెప్పిస్తుంటారు. ఈ క్రమంలో షాపులకు ఎదురుగా, రోడ్డుకు అడ్డంగా వాహనాలు నిలిపి దింపుకుంటున్నారు. ఇలా చాలాసేపు చేయడం వల్ల ప్రధానంగా ట్రాఫిక్ జామ్ అవుతోంది. ఈ విషయంలో వ్యాపారులు సమయ పాలన పాటించడంలేదు. జనసంచారం లేని సమయంలో సరుకులను అన్‌లోడ్ చేసుకోవాలనే ఆలోచన చేయడంలేదు. మెయిన్ రోడ్డుపై వాహనాలు నిలుపొద్దనే స్థానిక పోలీసుల ఆదేశాలను బేఖాతర్ చేస్తున్నారు.దీంతో ప్రజలు, ద్విచక్ర వాహనదారుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి మరోవైపు జాతీయ రహదారిపై ఇరువైపులా షాపుల ఎదుట లారీలు నిలిపి సరుకులను చాలాసేపు అన్‌లోడ్ చేస్తున్నారు. భద్రాచలం పట్టణంలో ట్రాఫిక్ జామ్ సమస్యపై భద్రాచలం పోలీసులు పలుమార్లు ఆదేశాలు జారీ చేశారు. ట్రాఫిక్ నియంత్రణకు సూచనలు చేశారు. అయినా ఆదేశాలను వ్యాపారస్తులు, వాహనదారులు బేఖాతరు చేస్తున్నారు.


పాత మార్కెట్ సమీపంలో రోడ్డు మీదే లారీ నిలిపి సరుకు దించుకున్న నిర్వాహకులు